గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహిస్తాం

విశాలాంధ్ర - నక్కపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ జాతీయ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులను తయారుచేస్తుందన్నారు. నక్కపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎల్.వి.రమణ ఆధ్వర్యంలో ఆస్ట్రోటర్ఫ్ మినీ హాకీ గ్రౌండ్ నిర్మాణ పనులను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. నక్కపల్లికి హాకీలో జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరావు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, మండల పార్టీ అధ్య క్షులు శీరం నరసింహ మూర్తి, ఉప సర్పంచ్ వీసం రాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

విశాలాంధ్ర - జి.మాడుగుల: సీఎం జగన్ వినూత్న ఆలోచనలతో ప్రజలకు పాలనను చేరువ చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కొయ్యూరు మండలం కంఠారం, జి.మాడుగుల మండలం సొలభం గ్రామ సచివాల యాలను, కంఠారంలో వైయస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకుంటే మరింత ఉత్తమ పాలన అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదుగు రమేష్, జడ్పిటిసి వారా నూకరాజు, వైస్ ఎంపీపీ అప్పన్న వెంకటరమణ, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, ఏఎంసీ చైర్మన్ జయతి రాజులమ్మ, మండల అధ్యక్షులు జల్లి బాబులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల అర్బన్ కాలనీలో మంగళవారం శ్రీ అభయాంజనేయస్వామి వారి తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామి వారిని గ్రామస్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండగ సందర్భంగా మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉత్తరాంధ్ర ఎడ్ల పరుగు పందెంల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీపట్టపు అచ్చితం, ఆ నలుగురు టీం, లంబోదర సైన్యం, హై స్కూల్ కాలనీ వాస్తవ్యులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా వైసీపీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: వైసీపీ అధికారం చేపట్టినప్పటి నుండి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. మండలంలోని గసభా పంచాయతీ పరిధి లోగిలి గ్రామ సమీపాన గల కోటి 80 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన వంతెనను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక ప్రభుత్వాలు అధికార పాలన సాగించినప్పటికీ రహదారి సౌకర్యం లేక గిరిజనులు రవాణా కష్టాలతో తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆయన చెప్పారు. గిరిజన తండాలకు రహదారి కష్టాలు తీర్చేందుకు వైసిపి ప్రభుత్వం ఎంతో బాధ్యతగా శ్రమిస్తుందని ఆయన చెప్పారు. గసభా పంచాయితీ పరిధిలో ఉన్న లోగిలి వంతెన నిర్మాణమే నిదర్శనంగా చెప్పవచ్చునని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా కోటి 80 లక్షలతో నిర్మాణం చేపట్టిన వంతెనకు కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి ఆ పంచాయతీ సర్పంచ్ సునీత, ఎంపీటీసీ జమ్మలు తీసుకువెళ్లారు. వంతెన కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, మరో నెల రోజుల్లో ఆయా పనులు కూడా పూర్తి దశలో చేపట్టి గిరిజనులకు రవాణా కష్టాలు తీరినట్లేనని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఈశ్వరి, జెడ్పిటిసి జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత, మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు సింహాచలం, కృష్ణారావు, మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ శెట్టి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెదముషిడివాడ వీఆర్వోపై సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని పెదముషిడివాడ గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) కె.అప్పారావుపై సస్పెన్స్ వేటు పడింది. పెదముషిడివాడ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో అలసత్వం వహించినందుకు గాను వీఆర్వోను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఈ నెల 8న ఉత్తర్వులు జారీ చేశారని పరవాడ డిప్యూటీ తహశీల్దార్ శాంతి భూషణ్ తెలిపారు. స్పందనలో పలు పిర్యాదుల నేపథ్యంలో దీనిపై పూర్తి స్థాయి విచారణ చేసిన అనంతరం వీఆర్వోను సస్పెండ్ చేశారు. కాగా ఇందులో ప్రమేయం ఉన్న పలువురు రెవెన్యూ అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. ఇంచార్జి ఆర్.ఐతో పాటు ఆర్డీవోకు కలెక్టర్ నోటీసులు ఇచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

శ్రీ సుదర్శన మహాయజ్ఞానికి ఏర్పాట్లు



విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి శ్రీ సుదర్శన మహాయజ్ఞానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ప్రతి రోజు కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీని వాసమూర్తి యాగశాల పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈ యాగంలో పాల్గొననున్న వైదిక ఋత్విక్కులను ఎంపిక చేసే పనుల్లో ప్రధాన అర్చక స్వాములు శ్రీనివా సాచార్యులు, స్థానాచార్యులు టిపి రాజగోపాల్ బిజీగా ఉన్నారు. యాగంలో పాల్గొన దాల్చిన దంపతులు ఆన్‌లైన్, కొండపైన ప్రత్యేక టిక్కెట్ల కౌంటర్, కొండక్రిందన శ్రీదేవి కాంప్లెక్స్‌లో పాత సి.ఆర్.ఓ కార్యాలయంలో పొందాలన్నారు.

చర్మ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - హుకుంపేట: మన్యంలో ప్రతి పాఠశాల విద్యార్థులకు చర్మ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ పేర్కొన్నారు. స్థానిక ఇంగ్లీష్ బాలికల పాఠశాలలో మంగళవారం ప్రత్యేక చర్మవ్యాధుల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల్లో ఒక విద్యార్థికి ఈ వ్యాధి ఉంటే వారి నుంచి తన చుట్టూ ఉన్న విద్యార్థులకు సక్రమిస్తుందని తెలిపారు. దీనిపై వైద్యాధికారులతో చర్చించి పాఠశాలల్లో ప్రత్యేకంగా చర్మ వ్యాధులపై వైద్య నిపుణులతో శిబిరం ఏర్పాటు చేయాలని తెలిపారు. మన్యంలో విద్యార్థుల రోగాలపై పైలెట్ ప్రాజెక్టు తయారు చేసి ప్రభుత్వానికి నివేదికను పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఓ జమల్ భాష, ఏటీడబ్ల్యూవో రజిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు రూ.5 కోట్ల బకాయిలు విడుదల

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు ప్రభుత్వం నుంచి వారికి రావలసిన బకాయిల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కార్మికుల ఇబ్బందులు తెలిసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ విషయంలో చొరవ తీసుకున్నారు. కార్మికులకు రావాల్సిన బకాయిల విడుదలకు సంబం ధించిన అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు ప్రభుత్వం చెల్లించవలసిన ఐదు కోట్ల 18 లక్షల రూపాయలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్‌ను మింది క్యాంపు కార్యాలయంలో ఫ్యాక్టరీ ఎండి పర్మినెంట్, దినసరి వేతన కార్మికులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి అమర్నాధుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో దంతులూరు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనితకు విజయం చేకూరాలని పాదయాత్ర

విశాలాంధ్ర - యస్.రాయవరం: పాయకరావుపేట నియోజకవర్గం టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనితకు విజయం చేకూరాలని మండల తెలుగు యువత అధ్యక్షుడు సుంకర శ్రీను అన్నవరం సత్యనారాయణ స్వామి గుడికి పాదయాత్ర ప్రారంభించారు. మంగళవారం ఉదయం ధర్మవరం గ్రామంలో సుంకర శ్రీను చేపట్టిన పాదయాత్రను వంగలపూడి అనిత చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయంకు వెళ్లే సమయంలో పలు ప్రాంతాల్లోని పాదయాత్రకు టిడిపి జనసేన కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, తుమ్మపాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - మల్కాపురం: ప్రతి విద్యార్థి రోజూ గ్రంథాలయాలను సందర్శించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంథాలయ రీజినల్ సెక్రటరీ వెంకట్రావు అన్నారు. స్థానిక మల్కా పురంలోని ప్రకాష్ నగర్‌లో గల శాఖా గ్రంథాలయంలో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాన్ని సందర్శించి మాట్లా డారు. గ్రంథాలయాలను సక్రమంగా ఉపయోగిం చుకుంటే విజ్ఞాన వంతమైన సమాజ నిర్మాణం సులభ తరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథక కార్యక్రమాలపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి ప్రసంగించారు. కార్యక్రమంలో వి.అజయ్ కుమార్, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

16న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - ఎలమంచిలి: ఈనెల 16వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ అధికారిణి సాయి కుమారి మంగళవారం తెలిపారు. ఎలమంచిలి కోర్టు పరిధిలో ఉన్న సివిల్ క్రిమినల్ కేసులతోపాటు కుటుంబ తగాదాలు వంటి రాజీ పడదగిన కేసులను కక్షిదారులు రాజీమార్గం ద్వారా సమస్యలు లోక అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. ఖర్చుతో పాటు సమయం వృధా కాకుండా ఉంటుందని తెలిపారు.

గీతంలో కృత్రిమ మేధపై సదస్సు



విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కృత్రిమ మేధపై ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. క్యాప్ జెమినీ సంస్థ సీనియర్ మేనేజర్ డాక్టర్ పూసపాటి రామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కృత్రిమ మేధ ప్రస్తుతం వివిధ రంగాలపై ప్రభావం చూపుతోందని ఆయన తెలిపారు. కృత్రిమ మేధ పనిచేసే విధానం, ఉపయోగాలు, చాట్‌జిపిటి గూరించి వివరించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ టి.ఉమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధ ద్వారా భవిష్యత్తులు పెరుగునున్న అవకాశాలపై చర్చించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎమ్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమయాపాలన పాటించాలి: డీఎల్‌పీఓ కుమార్

విశాలాంధ్ర - అనంతగిరి: సచివాలయ ఉద్యోగులు సమయపాలన తో పాటు డ్రెస్ కోడ్ సక్రమంగా పాటించాలని లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తప్పవని డీఎల్‌పీఓ కుమార్ హెచ్చరించారు. మంగళవారం కాశీపట్నం సచివాలయంలో సిబ్బందితో వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఆదేశించిన విధులు కచ్చితంగా నిర్వర్తించాలని అన్నారు. సమయపాలన పాటించి ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి కచ్చితంగా సచివాలయంకు వచ్చి వెళ్లాలని అలాగే ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. కాశీపట్నం పంచాయతీలో పర్మినెంట్ కార్యదర్శిని నియమించాలని, మంచినీటి సమస్య తీర్చాలని గిరిజన సంఘం నాయకులు సింగులు కృష్ణ తదితరులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈఓఆర్డీ గోపాలకృష్ణ, కార్యదర్శి వరలక్ష్మి, వీఆర్వో మానావతి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులు అందరితో సమానంగా అవకాశాలు పొందాలి

కలెక్టర్ డా ఎ.మల్లికార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రభుత్వం, దాతృత్వ సంస్థలు కల్పించిన అవకాశాలను వినియోగించుకొని దివ్యాంగులు సమాజంలో అందరితో సమానంగా పొందాలని జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జున కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) సహకారంతో సి.ఎస్.ఆర్ పనులలో భాగంగా దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు , వీల్ చైర్లు పంపిణీ చేశారు. సుమారు రూ.42 లక్షల విలువైన యాభై మోటరైజ్డ్ వాహనాలు, 200 వీల్ చైర్లు అందజేశారు. దివ్యాంగులు తమ దైనందిన జీవితంలో ప్రతిరోజూ పనులను సులభంగా చేసుకొనుటకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఐఓసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.సుధాకర్, దివ్యాంగుల సంస్థ సహాయ సంచాలకులు మాధవి, ఐఓసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.సుధాకర్, జనరల్ మేనేజర్ జి.సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత పంచాయతీ స్థలాలను స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర - పాయక రావుపేట: పట్టణంలోని లేఅవుట్లలో ఉన్న ఆక్రమణలో ఉన్న పంచాయతీ స్థలాలను స్వాధీనం చేసుకోవడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణానికి చెందిన జగతా నాగరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆక్రమణలో ఉన్న పంచాయతీ స్థలాలను విలేకరులకు చూపించారు. పంచాయతీ స్థలాలు ఆక్రమణలో ఉన్నాయని పంచాయతీ, జిల్లా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. పంచాయతీ స్థలాల్లో కొంత మంది ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు చేస్తే ఆక్రమణ దారులకు సమాచారం అందజేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌ని వివరణ కోరగా తమ వద్ద ఉన్న రికార్డులు ప్రకారం 17 లేఅవుట్లలో 17 పంచాయతీ స్థలాలు ఉన్నాయని, ఆక్రమణకు గురైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని, ఇందులో నాలుగు స్థలాలకు సంబంధించి లేఅవుట్ వేసిన వాళ్ళు రిజిస్ట్రేషన్ చేసి పంచాయతీకి అప్పగించారని తెలిపారు.

రూ.5.67 కోట్లతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - గాజువాక: జీవీఎంసీ 72వ వార్డు పరిధిలో 5.67 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు గాజువాక నియోజక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 72వ వార్డు కార్పొరేటర్ ఏజె స్టాలిన్‌తో కలిసి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగిరెడ్డి మాటాడుతూ గాజువాక నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. స్థానిక కార్పొరేటర్ ఏజే స్టాలిన్ మాట్లాడుతూ జీవీఎంసీ 72వ వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించామని, రోడ్లు, డ్రైనేజీ పనులకు, పార్కుల అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. జగ్గు జంక్షన్ కూడలి విస్తరణ, వంద అడుగుల రోడ్డు ఆధునీకరణ, విద్యా నగర్ కల్వర్టు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోగేష్, వి.బలరాం, సాలాపు రామా రావు, బి.సత్యనారాయణ, నీలకంఠం, డిప్యూటీ ఈఈ ఎం.ఆర్.ఎస్. అప్పారావు, రాజన రామారావు, సీపీఐ నాయకులు అప్పారి విష్ణు మూర్తి, జి.ఆనంద్, కాలనీ వాసులు దొడ్డి సత్యారావు, నీలకంఠం, మన్మదరావు పాల్గొన్నారు.

పెయింట్ మై స్ట్రీట్ ఛాలెంజ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఎకో వైజాగ్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగరాన్ని పర్యావరణ హిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రజల అవగాహన కొరకై ప్రతి వార్డులో "పెయింట్ మై స్ట్రీట్" ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సిరిపురం జంక్షన్ ఆలిండియా రేడియో స్టేషన్ సమీపంలో "పెయింట్ మై స్ట్రీట్" ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎకో-వైజాగ్ అంశాలైన ఎకో-క్లీన్, ఎకో-గ్రీన్, ఎకో-బ్లూ, ఎకో-జీరో ప్లాస్టిక్, ఎకో-జీరో పొల్యూషన్ అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రేంజర్ ఫోర్స్ ఎన్జీవో సౌజన్యంతో, ఫ్లూయెంట్ గ్రిడ్ సహకారంతో "పెయింట్ మై స్ట్రీట్" ఛాలెంజ్ కార్యక్రమాన్ని మొదటి విడతగా 2500 చ.అడుగుల గోడలపై సందేశాత్మకమైన చిత్రాలతో కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, నాల్గవ జోనల్ కమీషనర్ పివివిడి ప్రసాదరావు, యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.లక్ష్మి, యుఎన్‌డిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరాజా మని, ఫ్లూయెంట్ గ్రిడ్ వైస్ ప్రెసిడెంట్ విష్ణున్, ఎస్‌కె ఆడమ్స్, రవికాంత్ రెడ్డి, రేంజర్ ఫోర్సు ఎన్జివొ వ్యవస్థాపకులు ఎస్.నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

వేములవలస దళితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం: వేములవలస పంచాయతీ పరిధి సర్వే నెంబర్ 152లో జగనన్న ఇళ్ల స్థలాలలో దళితులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, స్థానిక దళితులకు మొదటి లిస్టులో ఒక పేరు కూడా మంజూరు కాలేదని, లిస్టును ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపకుడు భాగం గోపాలరావు గత వారం రోజుల క్రితం దరఖాస్తు చేశారు. రెవెన్యూ సిబ్బంది జగనన్న ఇళ్ల లిస్టును అందజేశారు. లిస్టులో ఉన్న 89 పేర్లలో అగ్రవర్ణాలకు 13, మిగతా 76 మంది ఒకే సామాజిక వర్గానికి చెందిన వారని తెలిపారు. ఆనందపురం మండలం అగ్ర స్థానంలో ఉన్న వేములవలస పంచాయతీలో ఉన్న దళి తులకు అన్యాయం జరిగితే మండల చిట్టచివర గ్రామా లలో అత్యంత దారుణమైన స్థితి ఉంటుందని, ఈ నియోజకవర్గంలో సుమారు 43 వేల ఓట్లు ఉన్న దళి తులకు గ్రామాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత నాయకులు సియాద్రి రాంబాబు, మంగళగిరి అబద్ధం, లంక పైడ్రాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండలంలో దోసూరులో వెలసిఉన్న పురాతన దేవాలయం శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఏడుగురు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం దేవదాయ శాఖ ఈవో అధ్యక్షతన చైర్మన్‌గా వారణాసి వెంకట జోగయ్య, వైస్ చైర్మన్‌గా గండి అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే డైరెక్టర్లుగా గొర్లి ప్రసన్నకుమార్, మట్ట ఈశ్వరమ్మ, జల్లూరి వరహాలు, చీపురుపల్లి సన్యాసమ్మ, పెదపాటి రాజిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మన్ వారణాసి వెంకట జోగయ్య మాట్లాడుతూ సోమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లాలం రాంబాబు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, కో జడ్పిటిసి నర్మాల కుమార్, మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు, పిన్నంరాజు వాసు, మాజీ ఎంపీపీ వడిశల శ్రీనివాసరావు, సియాద్రి బుజ్జి, బలిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సెంట్రల్ స్టోర్ జంక్షన్ కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం జరిగింది. 15వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు ఉక్కునగరం, త్రిష్ణ గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశాఖ ఉక్కు అమ్మకానికి వ్యతిరేకంగా సంఘీభావం తెలపడానికి బహిరంగ సభను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి. ఆదినారాయణ, కె.ఎస్.ఎన్.రావు, జె.అయోధ్య రామ్, నీరుకొండ రామచంద్రరావు, గణపతి రెడ్డి, డివి రమణ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, జె.రామకృష్ణ, వరసాల శ్రీనివాస్, పోరాట కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర- గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభ నగర్‌లో ప్రభుత్వం ద్వారా అందుకుంటున్న పథకాలను వాటి తాలూకా కరపత్రాలను జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు పంపిణీ చేశారు. పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ఆనంద్ కుమార్‌ను గెలిపించుకోవాలని అభ్యర్థించారు. బంట కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి 12వ వార్షికోత్సవం, శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి 4వ వార్షికోత్సవం సందర్భంగా పూజలు చేశారు. కార్యక్రమంలో సాలాపు మారయ్య, ధవళ గోపాల్, కంపర కోటేశ్వ రరావు, ఆర్పీలు విజయ, నాగలక్ష్మి, నర్సింగరావు, నాగరాజు, మధు, ప్రసాద్, శివ, రాము, స్వామి నాయుడు, అప్పారావు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి మద్దతు తెలపండి

విశాలాంధ్ర - కె.కోటపాడు: మార్చి 14వ తేదీ చలో ఢిల్లీకి మద్దతుగా జిల్లా మండల కేంద్రాలలో జరుగు నిరసన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు కోరారు. మండలంలోని 10 గ్రామాలలో బీజేపీ అనుసరిస్తున్న రైతాంగ కార్మిక, వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు. రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఢిల్లీ సరిహద్దులో 15 నెలలుగా రైతులు నిరసనలు పోరాటాలు చేపట్టగా దిగివచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాతపూర్వకంగా ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయకపోవడంతో దానిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు, సుఖ సత్యవతి, భూమిరెడ్డి అమ్మన్న పాల్గొన్నారు.

ఉప్పు సత్యాగ్రహానికి 94 ఏళ్లు

విశాలాంధ్ర - భీమిలి: మహాత్మా గాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం భారతీయుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ఉప్పు సత్యాగ్రహంను స్థాపించి నేటికి 94 ఏళ్ళు గడిచిన సందర్భంగా భీమిలి టీడీపీ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీయే స్వయాన దగ్గర ఉండి ఉప్పును పండించి ప్రజల్లో చైతన్యం రప్పించారని అన్నారు. ఆ సమయంలో 60 వేలమంది భారతీయుల్ని బ్రిటీష్ వారు జైల్లో పెట్టారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం ఒక సంవత్సరం వరకు కొనసాగి బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, రాజగిరి రమణ, అప్పికొండ నూకరాజు, వియ్యపు పోతురాజు, పిళ్ళా తాతారావు, సత్తరవు శివ, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, సత్తరవు చిన్న తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.597/2020

Between:
S. Srinivasa Rao & another ...Complainants
And
Smt. Baggam Vijaya Lakshmi ...Accused

NOTICE

To,
Accused:
Smt. Baggam Vijaya Lakshmi,
W/o. Satyanarayana, Flat No.5,
1st floor, Papayya Residency,
Green Gardens, Marripalem,
Visakhapatnam-18.

Please take notice that the above C.C.597/2020, which is filed by the complainant against you under Section 138 & 142 of N.I Act where in the Hon'ble Court Ordered to issue NBW against you and the same is pending, the Hon'ble Court ordered to issue proclamation under Section 82 (1) Cr.P.C. to execute the NBW as per Sub-Section 2 clause (i) (a) to (c) and the matter stands posted to **26-03-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said Court at **10:30 A.M** on **26-03-2024**, failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Hon'ble Court)
P. RAMJI & M (P). HEMALATHA
Advocates
Visakhapatnam, **Cell :98481 63349**

రేఖా నెం. 19/2024 తేది 12.03.2024 — గ్రామ పంచాయతీ కార్యాలయం, పాయకరావుపేట

టెండరు నోటీసు

అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట గ్రామ పంచాయతీలో 2024-2025 ఆర్థిక సంవత్సరంనకు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు ప్రకారం షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. తేది 14.03.2024 గురువారం ఉదయం 11.00 గం.ల నుండి 1.00 వరకు మాత్రమే గ్రామ పంచాయతీలో గల టెండరు బాక్సులో వేయవలెను. సదరు గం. 1.00 తదుపరి టెండరు నిరాకరించబడును. అదేరోజు గం. 3.00 ని.లకు టెండరుదారుల సమక్షంలో షీల్డు టెండర్లు తెరువబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్-1

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు
1	2024-25 ఆర్థిక సంవత్సరము కాంట్రాక్టు పద్ధతిపై పారిశుధ్య పనులకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు (బ్యాంక్ డిడి మాత్రమే)	10,000/-
2	2024-25 ఆర్థిక సంవత్సరములో కాంట్రాక్టు పద్ధతిపై నీటి సరఫరా పనులు రిపేరులు నిర్వహణా మొదలగు పనులకు లేబరును సరఫరా చేయుటకు (బ్యాంకు డిడి మాత్రమే)	5,000/-
3	2024-25 ఆర్థిక సంవత్సరములో ఐదు సులాబ్ కాంప్లెక్స్‌లలో పారిశుధ్య పనులు నిర్వహణ పనులకు లేబరును సరఫరా చేయుటకు (బ్యాంకు డిడి మాత్రమే)	3,000/-
4	2024-25 ఆర్థిక సంవత్సరములో కార్యాలయంలో కంప్యూటర్ నందు డేటా ఎంట్రీ మరియు ఇతర కార్యాలయ పనులు చేయుటకు (బ్యాంకు డిడి మాత్రమే)	2,000/-

(పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ పాయకరావుపేట వారి పేరున డిడి ద్వారా ధరావత్తులు చెల్లించాలి)

షెడ్యూల్-1 షరతులు:-

1. వ.నెం.1నకు టెండరు వేయువారు ప్రజలచే ఎన్నుకోబడిన ఆసామీలు కాని, వారి యింటి పేరుతో వున్న వారు గాని టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.
2. వ.నెం.1నకు టెండరు దాఖలు చేసే వారికి తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీకి సరఫరా చేసిన మనుషుల లిస్టు దాఖలా మరియు అనుభవం గల ధృవపత్రాలు జతపరచుచూ, టెండరులోని రేట్లు నిర్ణయించిన వేతనములు యిచ్చే బాధ్యత కాంట్రాక్టరుదే.
3. వ.నెం.2నకు సదరు టెండరుదారుడు నీటి సరఫరా పనులపై సుమారు 5 సం.ల ఏ డిపార్టుమెంటునందైనా అనుభవ ధృవపత్రాలు మరియు లిస్టు దాఖలా టెండరు సమయంలో దాఖలు చేయవలెను.
4. వ.నెం.4నకు టెండరు వేయుటకు ఏదైనా డిపార్ట్‌మెంటులో 5 సంవత్సరాల అనుభవం గల ధృవపత్రాలు టెండరుతో జతపరచవలెను. కంప్యూటర్ డేటా ఎంట్రీ గల సర్టిఫికెట్ జత చేయవలెను.

గమనిక: టెండరు ఖరారు కాబడిన వారికి గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెక్కు రూపేణా పేమెంటు చేయబడును. తదుపరి కాంట్రాక్టరుదే బాధ్యత.

(సం) జె.చంద్రశేఖర్,
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ - పాయకరావుపేట

ఎన్నికల ప్రక్రియలో ఐటీ సభ్యుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సభ్యుల పాత్ర చాలా కీలకమని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఐటీ అప్లికేషన్స్, యాప్స్ వినియోగం తదితర అంశాలపై జీవీఎంసీ చిల్డ్రన్ ఎరీనాలో వివిధ విభాగాల నుంచి ఎంపికైన ఐటీ టీం సభ్యులకు మంగళవారం శిక్షణ సదస్సు జరిగింది. జీవీఎంసీ ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్‌తో పాటు పాల్గొన్న జేసీ కె.మయూర్ అశోక్ పలు అంశాలపై మాట్లాడారు. ఐటీ టీం సభ్యులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ ఎం జరిగినా డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూంకు తెలియపరచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో జరిగే సంఘటనలను అప్లికేషన్ ప్రక్రియలో నమోదు చేయాలని చెప్పారు. ఎన్నికల నియమావళి దాటి ఎవరు ప్రవర్తించినా, ఉల్లంఘనలకు పాల్పడినా అలాంటి సంఘటనలను సీ-విజిల్ యాప్లో నమోదు చేయాలని సూచించారు. శిక్షణ సదస్సులో ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, ఆయా నియోజకవర్గాల ఏఆర్వోలు, ఏఈఆర్వోలు, వివిధ విభాగాల నుంచి ఎంపికైన ఐటీ బృంద సభ్యులు, ఇతర అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జంతువులను వేటాడే ఆయుధాలను పీఎస్‌లకు అప్పగించాలి

విశాలాంధ్ర - చింతూరు: డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో బొడ్డగండి పంచాయతీలో ఉన్న గ్రామాల్లో జంతువులను వేటాడే ఆయుధాలు ఎవరైనా కలిగి ఉంటే వాటిని వారం రోజుల్లోపు డొంకరాయి పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని డొంకరాయి ఎస్సై శివ కుమార్ తెలిపారు. ఆయుధాలను కలిగి ఉన్నట్లు సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, సమాచారం ఇచ్చిన వారికి తగిన రివార్డులు అందిస్తామని ఎస్సై తెలిపారు.

తెల్ల రేషన్ కార్డుదారులకు చోడి పిండి సరఫరా

విశాలాంధ్ర - రంపచోడవరం: ప్రజల ఆహార అలవాట్లకు అనుగుణంగా పౌష్టికాహార లోపాలను నిర్మూలించేందుకు గాను రాగిపిండిని సరఫరా చేస్తున్నట్టు సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ప్రతి తెల్ల రైస్ కార్డుకు ఒక కేజీ చొప్పున 11/-కు రాగి పిండి సరఫరా చేయనున్నట్టు తెలిపారు. రంపచోడవరం డివిజన్లో గల అడ్డతీగల, దేవీ పట్నం, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, రంపచోడవరం, వై.రామవరం మండలాల్లో గల తెల్లరైస్ కార్డుదారులు వినియోగించుకోవాలన్నారు.

శంకర్ ఫౌండేషన్‌లో ప్రపంచ కోమా వారోత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి: ఉత్తరాంధ్ర జిల్లాలో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరు గాంచిన నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఆ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ కమిల్ల బంగార్రాజు తెలియజేశారు. ఆసుపత్రి నుండి వేపగుంట వరకు గ్లకోమా వ్యాధి అవగాహన దాని నివారణ పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్లకోమా సీనియర్ నిపుణులు డా. కే.రవీంద్ర ఈ ర్యాలీని ప్రారంభించగా, ఆసుపత్రి డాక్టర్లు లక్ష్మి, మంజు వల్లి, కవిత దేవి, సువర్ణ, శశి మరియు ఉద్యోగులు, కవితదేవి, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు గ్లకోమా వ్యాధి లక్షణాలు, దాని నివారణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆసుపత్రి డి.జి.యం కె.బంగార్రాజు వెల్లడించారు.

ప్రకృతి కళాకారుడికి స్ఫూర్తినిస్తుంది

విశాలాంధ్ర - మల్కాపురం: ప్రకృతిని చూసి ప్రతి కళాకారుడు ఉత్తేజితుడు అవుతాడని, తన సృజనాత్మకతను ప్రదర్శిస్తాడని ప్రముఖ చిత్రకారుడు ద్వారపూడి శ్రీనివాస్ మహోర్ అన్నారు. స్థానిక క్రాంతి నగర్‌లోని సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో మంగళవారం ఆయన మాట్లాడారు. చిత్రలేఖనంలో ప్రతి రంగుకు ఒక అర్థం ఉందని అన్నారు. ప్రముఖ పాత్రికేయులు ఎస్. చలపతిరావు మాట్లాడుతూ పత్రికలు దేశ సమస్యలను సవివరంగా తెలుపుతాయని, పత్రికలు చదవకపోతే దేశం పట్ల అవగాహన ఉండదని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి.ఎస్.భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం అధికారి వి.అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షా అత్యవసర సమావేశం ఎందుకు

16వ వార్డ్ కౌన్సిలర్ జగదీశ్వరి

విశాలాంధ్ర - నర్సీపట్నం: అధ్యక్షా ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడానికి గల కారణమేమిటో ఇటు ప్రజలకు అటు ప్రతిపక్షాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి సమావేశంలో కోరారు. నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం ఛైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశం ప్రారంభంలో మున్సిపాలిటీలో ఇంత వరకు జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్ బకాయిలు అలాగే డ్రైవర్లుగా పనిచేసిన వారికి బకాయి ఉన్న జీతభత్యాలు తదితర అంశాలపై సభ్యులకు చదివి వినిపించారు. ఈ బిల్ బకాయిలు కాంప్రహెన్సివ్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం (సిఎఫ్ఎంఎస్) నుంచి పబ్లిక్ ఫైనాన్సియల్ మేనేజ్మెంట్ సిస్టం (పిఎఫ్ఎంఎస్) కు బదిలీ చేయడం జరిగిందని సభ్యులకు తెలియజేశారు. అయితే ఇదే విషయంపై సిఎఫ్ఎంఎస్ నుంచి పిఎఫ్ఎంఎస్ ఎందుకు మార్చడం జరిగింది, అసలు సిఎఫ్ఎంఎస్ అంటే ఏమిటి, ఈ వర్కులు చేసిన వారు ఎవరు, ఎంతమంది ఉన్నారు, వీరందరికీ చెల్లించాల్సి బకాయిలు ఈ విషయాలన్నీ ప్రజలకు, ప్రతిపక్షాలకు తెలియాల్సి ఉంది కనుక కమిషనర్ దీనిపై వివరణ ఇవ్వాలని కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి కోరారు. దీనిపై కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి 22వ తేదీన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ గ్రాంట్లు 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి మంజూరు చేయబడిన మూలధనం పనుల పూర్తయిన వాటికి చెల్లింపులు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. ఆ ఆదేశాలననుసరించి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సభ్యులకు ఈ విషయం తెలియజేసి ఆయా బకాయిలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేశామని కమిషనర్ వివరించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ కోనేటి రామకృష్ణ తోపాటు అధికారపక్ష ప్రతిపక్ష కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలం వజ్రగడ పంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కార్యాలయం, వెల్‌నెస్ సెంటర్, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాలను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్న ఘనత సీఎం జగన్‌కి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ, వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు వాసు, వైయస్సార్ సీనియర్ నాయకులు భద్రాచలం, ఎంపీడీవో చంద్రరావు, ఈఓపిఆర్‌డి సీతామహాలక్ష్మి, వజ్రగడ సర్పంచ్ కాళ్ళ వెంకట గౌరీ, లక్ష్మీ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నుండి మరో రెండు వందే భారత్ రైళ్లు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం నుంచి మరో రెండు వందే భారత్ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ మధ్య ఈ రైలు నడుస్తుండగా మరొకటి అందుబాటులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా మంగళవారం 10 వందే భారత్ రైళ్లను దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అందులో భాగంగా విశాఖ నుండి ప్రారంభం కానున్న విశాఖపట్నం - భువనేశ్వర్, విశాఖ - సికింద్రాబాద్‌ల మధ్య వందే భారత్ రైళ్లను ప్రధాని ప్రారంభించారు. వాల్తేర్ రైల్వే డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు డాక్టర్ కుటికుప్పల సూర్యారావు, డాక్టర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో ఖరీఫ్ 2023-24 సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ బుధవారంతో ముగుస్తుందని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. రైతుల వద్ద మిగిలిన ధాన్యం సేకరణ కొరకు 13వ తేదీ వరకు గడువు పెంచినట్లు చెప్పారు. కావున జిల్లాలోని రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు జేసీ మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రకటించిన కనీస మద్దతు ధరకు" ధాన్యం సేకరణ" జరుగుతుందని, ఇందుకు 10 రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. 2023-24 ఖరీఫ్ మార్కెటింగ్ సీజనులో జరిగే ఈ కొనుగోళ్లు మార్చి 13వ తేదీ బుధవారంతో ముగుస్తుందని తెలిపారు. కావున రైతులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో జేసీ కోరారు.

వ్యాయామ ఉపాధ్యాయుల సదస్సు

విశాలాంధ్ర - అడ్డతీగల: డివిజన్ స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సదస్సు అడ్డతీగలలోని వైటీసీ సెంటర్‌లో ఆసోసియేషన్ అధ్యక్షుడు విండెల కృష్ణారావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ అసోసియేషన్ రూల్స్ రెగ్యులేషన్‌కు అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కుంజం తిరుపతిరావు, జి.చిన్నారావు, సృజన, కె మంగ యమ్మ, ధర్మారావు, చిన్న స్వామి, రెడ్డి ఆదియ్య, సుదర్శన రావు, బోరంగి చిన్నా రావు, కె.లక్ష్మీ మల్లేష్, బాబూరావు, నాగిరెడ్డి, రమేష్, రామదాసు, కృష్ణవేణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సి.వి.రామన్ టాలెంట్ టెస్ట్‌లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు జనవరి 27న రాష్ట్ర వ్యాప్తంగా సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారిచే జనరల్ నాలెడ్జ్, మాథ్స్, సైన్స్ విభాగాలలో నిర్వహించిన 31వ సి.వి.రామన్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్ నందు శ్రీ ప్రకాష్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎం.దేవీష్న, ఇ.నవీన్ హర్ష ద్వితీయ స్థానంలో నిలిచి సి.వి.రామన్ టాలెంట్ టెస్ట్ నందు రాష్ట్ర స్థాయి యంగ్ జీనియస్ అవార్డులు సాధించారు. అలాగే జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో టి.గ్రీష్మ శ్రీ, డి.విఖ్యాత్, ఎస్.కౌశల్ కార్తికేయ, ఎం.ఎల్విత్, కె.గిరిచరణ్, ద్వితీయ స్థానంలో ఎ. సాత్విక, ఎ.జయంత్, ఆర్.లలిత్ నిలిచారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి.హెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఏప్రియల్ 4న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమం నందు విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - సీలేరు: పోలీసు శాఖ, రెడ్ క్రాస్ వారి సహకారంతో జీకేవీధి మండలం దారకొండ గ్రామంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో మారుమూల ప్రాంతాల నుంచి యువకులు వచ్చి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా గూడెంకొత్తవీధి సిఐ అప్పలనాయుడు, సీలేరు ఎస్సై జె.రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో చాలా మంది గర్భిణీలు, బాలింతలు రక్తం కొరతతో బాధపడుతున్నారని, వారందరికీ కూడా సరిపడినంత రక్తాన్ని అందించాలంటే అర్హులందరూ కూడా రక్తదానం చేయడానికి ఉత్సాహం చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దారకొండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.హిమబిందు, రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ లోహిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అహంకారంతో ఉన్నవారికి రాజకీయ భవిష్యత్తు ఉండదు

- వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ

విశాలాంధ్ర - పాయకరావుపేట: అహంకారంతో, శృతి మించిన రాజకీయ చేష్టలు ఉన్నవాళ్లకి రాజకీయ భవిష్యత్తు ఉండదని వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. వైఎస్సీపీ పట్టణ అధ్యక్షులుగా పాయకరావుపేటకు చెందిన ధనిశెట్టి సత్య మహేష్ (బాబి) నియమిస్తున్నట్లు బొడ్డేడ ప్రసాద్ ప్రకటించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం మంచి పని చేసిన నాయకులు, కార్యకర్తలను విస్మరించిన నేతలకు రాజకీయ భవిష్యత్తు లేకపోవడం చూస్తున్నా మన్నారు. రాబోయే ఎన్నికల్లో బూత్, పోల్ మేనేజ్మెంట్ చేయాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి అయితేనే ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు జరుగుతాయని ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న మనస్పర్థలు విడనాడాలని కోరారు. ఎన్నికల సమయంలో పదవులు ముఖ్య కిరీటం లాంటివని అన్నారు. అందర్నీ కలుపుకునే సమయంలో ఒక మెట్టు దిగిన తప్పు లేదన్నారు. జిల్లాలో వైసిపికి మొట్టమొదటి కైవసం చేసుకునే నియోజకవర్గం పాయకరావుపేట అని బొడ్డేడ ప్రసాద్ అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన ధనిశెట్టి సత్య మహేష్ (బాబి), యూత్ అధ్యక్షులు విరాధి రాజు లను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, దేవవరపు సూర్య చక్రం, ధనిశెట్టి బాబూరావు, జగతా శ్రీను, ఐనరపు సత్యనారాయణ, గోసల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

విశాలాంధ్ర - రంపచోడవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఐటీడీఏ ఆధ్వర్యంలో ట్యూటోరియల్ కోర్సు, మారేడుమిల్లి నందు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి జి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణలో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో పాటు శిక్షణ వ్యవధి 3 నెలలు ఉంటుందన్నారు. 18 నుండి 35 సం గల నిరుద్యోగ గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 8333046514/9550004553కు సంప్రదించాలని కోరారు.

ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని మినీ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను సిహెచ్ శాంత కుమారి, యం.విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ వివి లక్ష్మీనారాయణ సమక్షంలో మహిళలందరూ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు పాయం వెంకటలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి విజయ్ కుమారి, ఎస్ విజయ్ కుమారి, ఎస్ రమణకుమారి, ఎస్ రమ్య, కె శారద, ఓ భవాని, శాంతి కుమారి, ఎం విజయ, వి శాంత, ఎస్ శాంతి, ఎం సుబ్బలక్ష్మి, ఎం సుబ్బమ్మ, జె శ్రావణి, సత్యవతి, వరలక్ష్మి, ఎం.మీనా, కె.పోశమ్మ పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

విశాలాంధ్ర - భీమిలి: చిట్టివలస బంతాట మైదానంలో ఘనంగా మహిళ దినోత్సవ వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్‌రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ విశాఖ వైఎస్సీపీ పార్లమెంటరీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, మాజీ మంత్రి బాలరాజు పాల్గొన్నారు. ముందుగా స్థానిక వైసిపి నాయకులు, మహిళలు మాజీ ఎంపీ ఝాన్సీని శాలువా కప్పి సన్మానించారు. మహిళలను గౌరవించడం భారతీయ సంప్రదాయమని తెలియజేశారు. వైఎస్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగలేదని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో రాజకీయంగా అనేక పదవులు అనుభవించిన మహిళలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గంగాదేవి పండగకు పదివేలు పైలా విరాళం

విశాలాంధ్ర - దేవీకాడ: మండలంలోని వరహాపురం గ్రామంలో గంగాదేవి పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకోటి వెంకటసత్యనారాయణ, ధర్మశెట్టి వరహాలనాయుడు, తాతికొండ దేవుడునాయుడు, మిస్సో రామారావు, మిస్సో శ్రీను, ఎలమంచిలి అప్పారావు, బాలిబోయిన గంగరాజు, మైసర్ల కన్నబాబు, గొర్లె గణేష్, దాలిబోయిన చల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్విరామ కృషితో వికసిత్ భారత్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలు నిర్విరామంగా కృషి చేసి వికసిత్ భారత్‌ను ఆవిష్కరించిందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని లాసన్స్ బే కాలనీ బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన దేశం ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత భారత్ లో పాల్గొనడానికి విశాఖ నగరం వచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 1.10లక్షల కోట్లతో 40 ప్రాజెక్టుల కింద జాతీయ రహదారుల అభివృద్ధి చేసామన్నారు. విశాఖలో తాను పోటీకి సిద్ధమని అధిష్టానానికి చెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్, బీజేపీ అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, సురేంద్ర రెడ్డి, ప్రకాష్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు కార్యాలయ ఆవరణలో బీజేపీ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు.

కమ్యూనిస్ట్ వామపక్ష ఉమ్మడి అభ్యర్థిని గెలిపిద్దాం

విశాలాంధ్ర - రంపచోడవరం: సీపీఐ, కాంగ్రెస్ వామ పక్షాలు ఆదివాసి కార్మిక ప్రజా సంఘం బలపర్చిన సిపిఎం రంపచోడవరం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మంగళవారం రంపచోడవరంలో జరిగిన సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్రంలో మోదీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని మోదీ కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ లౌకిక వాదానికి విఘాతం కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు (ఐవి), సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారామ్, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు టి.అరుణ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, డివిజన్ కార్యదర్శి ఎమ్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర - గంగవరం: మండల కేంద్రమైన కొత్త గంగవరంలో తెలుగుదేశం పార్టీ శంఖారావం కార్యక్రమం నిర్వహించి టిడిపి పార్టీ సూపర్ సిక్స్ పథకాలు గురించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ డాక్టర్ కీగల ప్రభ మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షుడు ఆదేశాల మేరకు ఈ శంఖారావ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను ప్రజల కోసం అమలు చేయడం జరుగుతుందన్నారు. యువతకు 20 లక్షల రూపాయల మేర ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్రతి నెల 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బంధ ఎంపీటీసీ ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, బూత్ ఇన్చార్జులు నాగిరెడ్డి, సారవు సత్యవేణి, సరోజిని పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు పతకాల పంట

విశాలాంధ్ర - ఏటపాక: ఈనెల 9, 10, 11వ తేదీలలో హైదరాబాదు చందానగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు మూడు బంగారు పతకాలు, ఒక సిల్వర్ పతకం సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి తెలిపారు. 69 కేజీల విభాగంలో మామిడి భూమికకు సిల్వర్ పతకం మాస్టర్ 2 74 కేజీల విభాగంలో మహంతి వెంకటకృష్ణాజి (సుధా జ్యువెలర్స్ అధినేత)కి బంగారు పతకం, మాస్టర్ 4 83 కేజీల విభాగంలో గొర్రె దుర్గేశ్వరరావుకి బంగారు పతకం, మాస్టర్ 4 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహన్ రావుకి బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, వర్తకసంఘం పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు, తదితరులు అభినందించారు.

పెందుర్తి అసెంబ్లీ సీటు కోసం బీజేపీ ముమ్మర ప్రయత్నాలు

విశాలాంధ్ర - పెందుర్తి: ఏపీలో అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ఇప్పటివరకు స్తబ్దుగా ఉన్న రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ముఖ్యంగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల మధ్య పొత్తు కుదరడంతో ఆ పార్టీల్లో ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది. కాగా అసెంబ్లీలోకి సభ స్థానాల్లో బీజేపీకి కేటాయించడంతో ఆ నియోజకవర్గ పరిధిలోని ఒక అసెంబ్లీ స్థానాన్ని బిజెపికి కేటాయించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ముఖ్యంగా పెందుర్తి అసెంబ్లీ స్థానాన్ని బిజెపికి కేటాయించాలని ఆ పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. ఈ మేరకు విశాఖ వచ్చిన ఆ పార్టీ సీనియర్ నాయకులు, అనకాపల్లి లోకసభ అభ్యర్థి సీఎం రమేష్‌ను పలువురు నాయకులు కలిసి తమ ప్రతిపాదనను వివరించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామునాయుడు బరిలో దిగడానికి సిద్ధ పడుతున్నారు. గత తొమ్మిదేళ్లుగా పార్టీని ప్రగతి పథంలో నడిపించడం తోపాటు వ్యక్తిగతంగా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగారు. గత జీవీఎంసీ ఎన్నికల్లో 96వ వార్డు నుంచి పోటీ చేసి రాజకీయ ఉనికిని చాటుకున్నారు. వికసిత్ భారత్, పోరు యాత్ర ఒకటి, రెండు కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ వర్గాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పార్టీ కార్యాలయాలను ప్రారంభించి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. మరో వైపు ఆర్థికంగా స్థితిమంతుడైన రామునాయుడు వైపే బిజెపి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు గురువు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్, గొర్లె రామునాయుడుకు పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం సీటు ఇప్పించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే బిజెపి తరఫున నామినేషన్ వేయడానికి మంచి ముహూర్తం కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే పొత్తు ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

లైసెన్స్ లేని ఆయుధాలను సరెండర్ చేయాలి

విశాలాంధ్ర - గంగవరం: రానున్న ఎన్నికల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మండలంలోని నాటు తుపాకులు, లైసెన్స్ లేని ఆయుధాలను పోలీస్ స్టేషన్లో వారం రోజుల్లో సరెండర్ చేయాలని ఎస్సై కోరారు. అలా చేయని పక్షంలో ఆయుధాలు కలిగిన వారిపై భారతీయ ఆయుధాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు.

వైఎస్సీపీతోనే సంక్షేమ పథకాలు అమలు

విశాలాంధ్ర - చింతపల్లి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని కిటుముల సర్పంచ్ గెమ్మెల రమణమ్మ అన్నారు. పంచాయతీ పరిధిలోని 149వ బూత్ పరిధిలో మంగళవారం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మనమంతా కలిసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పాడేరు నియోజక వర్గంలో మత్స్యరాస విశ్వేశ్వర రాజును అఖండ మెజారిటీ తో గెలిపించడమే జగనన్నకు బహుమతిగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సీపీ బూత్ కన్వీనర్ సన్యాసిరావు, గృహసారథులు, వార్డ్ సభ్యులు, పెద్ద గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందుకూరులో శంఖారావం

విశాలాంధ్ర - దేవీపట్నం: మండలంలోని ఇందుకూరు పంచాయతీలో రంపచోడవరం టిడిపి ఇన్చార్జి వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు టీం -2 తరుపున శంఖారావం, సూపర్ సిక్స్ కార్యక్రమంను మండల పార్టీ ఉపాధ్యక్షులు ముద్దు త్రిమూర్తులు, క్లస్టర్ ఇన్చార్జి మగాపు బాబూరావులు నిర్వహించారు./ ఈ కార్యక్రమంలో రంపచోడవరం పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు జె.ఎస్.నగేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్లె చంటి బాబు, అరకు పార్లమెంటు బిసి సెల్ ఉపాధ్యక్షులు జానప నాగేశ్వరరావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు లంక హరిబాబు, మాజీ సర్పంచ్ కంకిపాటి గౌరీశ్వరి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: రానున్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియామావళి పక్కాగా పకడ్బందీగా అమలు చేస్తామని, అందుకు అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. విజయ సునీత విజ్ఞప్తి చేసారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలోనైన వచ్చే అవకాశం ఉందని, నోటిఫికేషన్ జారీ ఐన తక్షణం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావాలి అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ పార్టీలకు చెందిన అంశాలు తొలగించాలని, 48 గంటల్లో పబ్లిక్ ప్రదేశాలలో, 72 గంటల్లో ప్రవేట్ ప్రదేశాలలో తొలగింపులు జరగాలని వివరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల కమిషన్ కు నివేదించి వారి ఆదేశాల మేరకు అదనపు భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు నియోజకవర్గాలకు మూడు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పి. అంబేద్కర్ పాల్గొన్నారు.

ఓటు అనే అస్త్రంతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఓటు అనే అస్త్రంతో ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, 24వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి అన్నారు. మంగళవారం శంఖారావం భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. శివ పురం నుంచి గంగరాజు మేడ వరకు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యక్షతన జరిగిన సభలో పద్మావతి మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి ఇప్పుడుకనిపించడం లేదన్నారు. ఎమ్మెల్యే గణేష్ అయ్యన్నపాత్రుడు పైన నాయకులు కార్యకర్తలు మీద కేసులు పెట్టడానికి చూపిస్తున్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై చూపించడం లేదన్నారు. నర్సీపట్నం విద్య హబ్‌గా తీర్చిదిద్దిన ఘనత అయ్యన్నపాత్రుడుకి దక్కుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం అయ్యన్న కుటుంబాన్ని కుటుంబ సభ్యులను ఎంతగానో ఇబ్బందులకు గురి చేశారన్నారు. మరో రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోవిందు, శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ రావడ నాయుడు జనసేన నాయకులు అద్దేపల్లి గణేష్, బీజేపీ శివ నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అసత్య వ్యాఖ్యలపై ఖండన

విశాలాంధ్ర - పాయకరావుపేట: దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్‌పై సోషల్ మీడియాలో చేసిన అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ తెలిపారు. పాయకరావుపేటలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత పంచాయతీ లంటూ జాతిని తప్పుదారి పట్టిస్తున్నారని, జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ఏజెంట్ గా మారి దళితులకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. తమ పార్టీ నాయకులు కృష్ణ స్వరూప్ 32 ఏళ్లుగా ప్రజల పక్షాన పోరాటం చేస్తూ దళిత మానవ హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మెజార్టీ దళిత జాతులే సీఎం పదవిని సాధించుకోవాలని తెలిపారు. ప్రత్యేక దళిత పంచాయతీల పేరుతో కుల పంచాయతీల విచ్ఛిన్నం వాదం చేయడం సరైనది కాదన్నారు. 2014 ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం ఏడాదికి బడ్జెట్ నుంచి 18 వేల కోట్ల రూపాయలు నిధులను విడుదల కోసం జగన్మోహన్ రెడ్డి పై పోరాటం చేయాలని, సబ్ ప్లాన్ నిధులు సాధించుకోవడం ద్వారానే దళిత వాడలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అటువంటప్పుడే దళిత జాతి సామాజిక, ఆర్థికంగా పురోగతి చెందుతారని, గ్రామంలోని అన్ని కులాలతో సమానంగా దళితులు అభివృద్ధి చెందుతారని తెలిపారు. కృష్ణ స్వరూప్ ను విమర్శించిన వారు వెంటనే బహిరంగ క్షమాపణ అన్నపూర్ణ డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి రామచంద్రరావు, పార్టీ తుని అసెంబ్లీ ఇంచార్జ్ సాకా రాధాకృష్ణ, మాలమహానాడు జిల్లా శాఖ అధ్యక్షులు తట్టా శ్రీనివాస్ రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు జెక్కల సూరిబాబు, చిరుకూరి రమణ, చిరుకూరి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నథింగ్ ఫోన్ (2ఏ)కు సేల్స్ ప్రారంభం

విశాలాంధ్ర- విశాఖ సిటీ: లండన్‌కు చెందిన టెక్ కంపెనీ నథింగ్ ఆ ఫోన్ (2ఏ) ఇప్పుడు ఫ్లిప్ కార్ట్, క్రోమా, విజయ్ సేల్స్ మరియు ఇతర ప్రముఖ అవుట్ లెట్స్ లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉందని ఉత్తేజభరితంగా ప్రకటిస్తోంది. మీడియా టెక్, ఫోన్ (2ఏ)తో సహ-ఇంజనీరింగ్ చేయబడిన డైమెన్సిటీ 7200 ప్రో ప్రాసెసర్ కలిగి ఉండటం సాటిలేని పవర్ సామర్థ్యం మరియు మెరుగు వేగాన్ని నిర్ధారిస్తుంది, రామ్ బూస్టర్ టెక్నాలజీతో 20 జీ బీ (12 జీ బీ ప్లస్ 8 జీ బీ) రామ్ ద్వారా మెరుగుపరచబడింది. స్మార్ట్ క్లీన్ మరియు అడాప్టివ్ ఎన్ టీఎఫ్ఎస్ వంటి అనుకూలీకరణలతో, నథింగ్ మరియు మీడియా టెక్ లు 10 శాతం వరకు పవర్ వినియోగాన్ని తగ్గించాయి. మెరుగుపరచబడిన జీవిత కాలంతో డివైజ్ కు భారీ 5,000 ఎం ఎ హెచ్ బ్యాటరీ ఉంది.

వేగవంతమైన పవర్-అప్స్ కోసం 45 దబ్ల్యూ ఫాస్ట్ ఛార్జింగ్ కు మద్దతునిస్తోంది.

వేసవి సందర్భంగా టాటా గ్లూకో ప్లస్ నూతన పివిసి

విశాఖపట్నం/విశాఖపట్నం: ప్రపంచ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా యొక్క ఎనర్జయిజింగ్ భాగస్వామి అయిన టాటా గ్లూకో ప్లస్ భారతదేశంలోని ఫుట్‌బాల్ ప్రేమికులకు అర్జెంటీనాను ఎలాంటి ఖర్చు లేకుండా సందర్శించే అవకాశం కల్పిస్తూ తన కొత్త సీజన్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది ద్వితీయార్థం లో లియోనెల్ మెస్సీ, ఏంజెల్ డి మారియా, జూలియన్ అల్వారెజ్ మరియు ఎంజో ఫెర్నాండెజ్ వంటి స్టార్ ప్లేయర్‌లను కలిగి ఉన్న వరల్డ్ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా, ప్రత్యక్షంగా ఆడనున్న మ్యాచ్ ను అర్జెంటీనాలో వీక్షించే అద్భుతమైన అవకాశం విజేతలకు కలుగుతుంది. ఈ ప్రత్యేక అవకాశం కేవలం ఒక సిప్ దూరంలో ఉంది మరియు ఏదైనా టాటా గ్లూకో ప్లస్ ఉత్పత్తిని కొనుగోలు చేసి ప్యాక్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఈ అవకాశం పొందవచ్చు. టాటా గ్లూకో ప్లస్ యొక్క తాజా బ్రాండ్ చలనచిత్రాలు సవాళ్లను వినోదభరితంగా మార్చే బ్రాండ్ ఉద్దేశ్యాన్ని సజీవంగా తీసుకువస్తాయి.

నాటు తుపాకీలను పీఎస్‌లకు అప్పగించాలి



విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని గిరిజన గ్రామల్లో ఎవరికైన నాటు తుపాకీలు ఉన్న యెడల ఈ వారం రోజుల వ్యవధిలో స్థానిక పోలీసు స్టేషన్ లో అప్పగించాలని లేని యెడల వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని సీఐ సన్యాసి నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతు గిరిజన గ్రామల్లో అనేక గ్రామ ల్లో నాటు తుపాకి లు ఉన్నట్లు తమ కు సమాచారం తెలిసిందని ఆయన తెలిపారు. ఆగ్రామల్లో ఎవరి వద్ద అయిన సరే నాటుతు పాకిలు ఉన్న యెడల ఈ రోజు నుంచి వారం రోజు లు వ్యవధిలో అప్పగించాలన్నారు వారం రోజుల తరవాత గ్రామలో తనిఖీలు నిర్వహిస్తామని ఈ తని ఖీల్లో ఎవరి వద్ద అయిన నాటు తుపాకీలు దొరికిన యెడల అట్టివా రిపై ఏఆర్ఎంఎస్ చట్టప్రకారం కేసులు నమోదు చేసి 10 సంవత్స రాలు జైలు శిక్ష విధించబడు తుందని ఆయన తెలిపారు. ఏ గ్రామంలోనైన సరే నాటు తుపాకి లు ఉన్నట్లు గుర్తుంచి తమకు 9440904228, 9440225277 నెంబర్లకు సమాచరం అందించినవారి పేరు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వైయస్సార్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - నక్కపల్లి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 వసంతాలు పూర్తిచేసుకుని 15వ సంతాల్లోకి అడుగు పెట్టిన సందర్భంగా దివంగత నేత వైయస్సార్ కు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నివాళు లర్పించారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,సర్పంచ్ నేతలు జయ రత్న కుమారి, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, పార్టీ నాయకులు వెలగా ఈశ్వరరావు, ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను, దేవవరపు వెంకట సత్తయ్య మన బాల తాతారావు, జిల్లా బీసీ సెల్ లో ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, సాదిరెడ్డి శ్రీను, నవర నూకరాజు శర్మ, పొడగట్ల వెంకటేశ్వరరావు, తల్లా భార్గవ్ ,గంట తిరుపతిరావు, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు తదితరులు ఉన్నారు.

యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: మండలంలోని ఇందుకూరు పంచాయితీ ఫజుల్లాబాద్ గ్రామంలో రంపచోడవరం సిఐ వాసా వెంకటేశ్వరరావు ఆదేశాలతో దేవీపట్నం ఎస్సై కెవి నాగార్జున ప్రజలకు అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రజలు ఆన్లైన్ యాప్‌లు ద్వారా మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆటోలు మితిమీరిన వేగంతో నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని అదే విధంగా మహిళలు పట్ల అగౌరంగా ప్రవర్తించరాదు అని సూచించారు. అదే విధంగా యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంవీసీ 87 వార్డు లో వైయస్ఆర్‌సీపీ 14వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా గాజువాక నియోజకవర్గం మండల క్లస్టర్ 4 అధ్యక్షులు ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. 87 వ వార్డ్ లో కణితి గాంధీ బొమ్మ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మార్పు శేషు, ముద్దపు మురళిమహానా, బోండా గోవిందరాజు, హరీష్, చిన్న, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖపల్లి కూడలిలో ఉన్న వై. ఎస్. ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు

లు అర్పించారు. తదనంతరం రేఖపల్లి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య అధ్యక్షతన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జై శ్రీ, మండల ఇంఛార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్ సి ఎస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, చిన్న మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు,రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి,ఉప సర్పంచ్ ముంజూపు రాము,మండల నాయకులు కాపారపు ఉమామహేశ్వరరావు, ముత్యాలరావు, మామిడి బాలాజీ, మామిడి రాజు,సచివాలయ కన్వీనర్ లు మాచర్ల వెంగలరావు, చీమల కాంతారావు,మోడెమ్ నరేష్,వడ్డనపు రాజారావు, గూటాల ముత్యాలరావు, ముత్యాల జయరాజు, పట్టీల సీతయ్య సోడి చిరంజీవి, మోహన్ రెడ్డి, మొడెం రాజేష్ కార్యకర్తలు గృహసారదులు, తదితరులు హాజరయ్యారు.

యస్.రాయవరం: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఎస్. రాయవరం లో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైయస్సార్ విగ్రహంకు పాయక

రావుపేట నియోజకవర్గం వైసీపీ ఇన్ చార్జ్ రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు చేతులు మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోన లోవ లక్ష్మి, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు శ్రీపతిరాజు, మధు వర్మ, ఆదిమూర్తి, మండల వైసీపీ యువజన అధ్యక్షుడు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

జీకే వీధి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13 వసంతాలు పూర్తిచేసుకుని నేటికీ 14 వ ప్రజా ప్రస్థానానికి అడుగుపెట్టిన శుభ సందర్భంగా మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, సొసైటీ చైర్మన్ పి అరుణ

కుమార్ మరియు నాయకులతో కలిసి జీ కె వీధి మండల కేంద్ర కూడలిలో దివంగత నేత వైయస్సార్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,బి ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనందరావు, లోత దేవుడు, సర్పంచ్ సుభద్ర, అల్లూరి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కంకిపాటి శ్రీరాములు , సర్పంచులు, ఎంపీటీసీలు, కన్వీనర్లు, గృహ సానులు తదితర నాయకులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని మాసాహెబ్ పేట గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,

వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరవేశారు. కేక్ కట్ చేశారు. అలాగే పట్టణంలో జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జగతా శ్రీను, పిరాధి రాజు, కొప్పిశెట్టి రామ్మోహన్, దోమాడ సుందరం, సుందరలత, శేషారత్నం, సలికే అచ్చయ్య, వేమగిరి లక్ష్మణరావు, గుల్ల నాగు, దాడి తాతారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాసాహెబ్ పేట లో జరిగిన కార్యక్రమంలో కొంతం నరేష్, గెడ్డమూరి శ్రీనివాసరావు, పన్నీరు పాపారావు, వంగలపూడి రామారావు, దేవవరపు రాజేష్ ఖన్నా, పల్లెల వెంకట్, దేవవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో

మంగళవారం ఘనంగా జరిగాయి. జీవీఎంసీ జోన్ 8 కార్యాలయం సమీపానగల స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాగేశ్వరరావు పేదలకు చీరలు, వృద్ధులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో ఏపీలో వైసిపి దిన దినాభివృద్ధి చెందుతుందని నాగేశ్వరరావు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ తర్వాత బంటా కాలనీలో గల శ్రీ వీరాంజనేయ స్వామి 12వ వార్షికోత్సవం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో యతిరాజుల నాగేశ్వరావు తదితరులు పాల్గొని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించాలని కోరుతూ

ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో పార్టీ నాయకులు మేడిశెట్టి ఈశ్వరరావు మాస్టర్, రాంబాబు పట్నాయక్, రామరాజు, ఆలయ కమిటీ సభ్యులు ఏస్. కే. వల్లి, జవాన శంకర్, కంచిపాటి జగదీష్, మద్ది సింహాచలం, యలమంచిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం పాలేం: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాయంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు దాడి రమేష్ ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12వ తేదీన 14వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కుంభా రవిబాబు, మాజీ శాసన సభ్యులు చింతలపూడి

వెంకటరమయ్య, పార్టీ కార్యాలయ పరిశీలకులు జి రవి రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అనూష పట్నాయక్, పేర్ల విజయ్ చందర్, రాష్ట్ర అనుబంధ విభాగం ఉపాధ్యక్షులు ద్రోణం రాజు శ్రీవాత్సవ, పేడాడ రమణి కుమారి, ఐ.హెచ్ ఫూరుక్, జోనల్ ఇన్ చార్జలు వంకాయల మారుతీ ప్రసాద్, అల్లంపల్లి రాజబాబు, జానికి రావు కార్పొరేట్లు శేశి కల , జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు కృపజ్యోతి, బొని శివరామ కృష్ణ, పెంద్ర అప్పన్న, నమ్మి లక్ష్మణరావు, బయ్యవరపు రాధా, కోరాడ అప్పల స్వామి , వనపల్లి ఈశ్వర రావు , మాజీ చైర్మన్ పిల్ల సుజాత సత్యనారాయణ, రాష్ట్ర , జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి సభ్యులు జగ్గుపల్లి అప్పలరాజు, కే రామన్న పాత్రుడు, రాజేశ్వరి దాసరి రమేష్, మధుసంపతి, జగ్గుపల్లి నగేష్, బెవర జగదీష్ , గొలగాని లక్ష్మి, రెడ్డి , రాజు కుమారి, ఆశా జ్యోతి , రాష్ట్ర ,జిల్లా వివిధ డైరెక్టర్లు సువ్వాడ శ్రీదేవి, మోహన్ రావు , పార్టీ నాయుకులు శరత చంద్ర, నల్ల రవి కుమార్ , గొలగాని రాము తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి. అందుకు ప్రజలంతా సహకరించి వైఎస్సార్సీపీని గెలిపించుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. మంగళవారం వైఎస్సార్సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో ఎన్టీఆర్ మినీ స్టేడియం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే గణేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ముందుగా వైఎస్సార్సీపీ పార్టీ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతు న్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా

వైఎస్సార్సీపీకి ఓటువేసి గెలిపించడం ద్వారా రాష్టాన్ని మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మాజీ చైర్ పర్సన్ జి.ఆదిలక్ష్మి, 16వ వార్డు కౌన్సెలర్ వీరమాచినేని జగదీశ్వరి, వైఎస్సార్సీపీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, తోపాటు పలువురు మున్సిపల్ కౌన్సెలర్లు, వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగుల మండల కేంద్రంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో వైయస్సార్ విగ్రహానికి ఎంపిపి తాళపురెడ్డి వెంకట రాజారామ్, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పెదబాబు తదితరులు

పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు, ఎంపిటిసి కుక్కర మహేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థినీలకు పరుపులు వితరణ

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల వసతి గృహ విద్యార్థినిలకు విశాఖ రోటరీ క్లబ్ పరుపులను వితరణ చేసింది. సురభి గ్రాండ్ ఇన్విలేసన్ సేరే మని కార్యక్రమంలో భాగంగా విశాఖ సిటీ ది గేట్వే హెటల్లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) రాజీవ్ కుమార్, క్లబ్ గవర్నర్స్ సుబ్బారావు, జగన్మోహన్‌లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌కు పరుపులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రశేఖర్ వసతి గృహాధికారి రవికుమార్ మాట్లాడుతూ గిరిజన వసతి గృహ విద్యార్థులకు పరుపుల వితరణకు తోడ్పాటు నిచ్చిన పెందుర్తి సంక్షేమ అధికారి సత్యకు విద్యార్థినిలు కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా హిందీ ప్రచార పరీక్షలు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ హిందీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని పాడేరు ఐటీడీఏ హిందీ ప్రచార సభ కన్వీనర్ శెట్టి సూరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కించమండ ప్రభుత్వ పాఠశాలలోని ఈ నెల 9 నుండి 11 వరకు మూడు రోజులు పాటుగా హిందీ నాగరి బోద్, హిందీ విద్యన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మూడు రోజులు పాటుగా నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ జోనల్ కన్వీనర్ మల్లు పాల్గొన్నారు.

ప్రత్యేక దళాలతో పోలీస్ మార్చ్

విశాలాంధ్ర - ఆనందపురం: రాబోయే ఎన్నికల సంసిద్ధం కొరకు ప్రత్యేక ఆర్పిఎఫ్, సిఆర్పిఎఫ్ ఆనందపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టీవీ.తిరుపతిరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో మండలంలో మంగళవారం బంటుపల్లి వారి కల్లాలు, సొంత్యాం, తర్లువాడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పోలింగ్ బూత్ వద్ద ప్రత్యేక దళం సుమారు 70 మందికి పైగా ప్రత్యేక దళాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఉన్న రెండు పోలింగ్ బూత్‌ల వద్ద కవాతు బలగాలతో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ తిరుపతిరావు, ఆనందపురం సబ్ ఇన్స్పెక్టర్లు గంట్యాడ సంతోష్, వందిరి శివ, ఏఎస్ఐ పైడిరాజు, పోలీస్ సిబ్బంది భద్రతా బలగాలు పాల్గొన్నారు.

పెందుర్తి మసీదులో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - పెందుర్తి: ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ షఫీఉల్లా ఆధ్వర్యంలో పెందుర్తి ఏ రజాయే ముస్తఫా మసీద్‌లో మంగళవారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా డీసీపీ -2 మేక సత్తిబాబు హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న అతిధులను షేక్ షఫీవుల్లా, మసీదు ప్రెసిడెంట్ షేక్ రహమాన్ తదితరులు ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు కరీముల్లా షేక్ ఇషాక్ షేక్ మదీనా తదితరులు పాల్గొన్నారు.

రేవుపోలవరంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో రేవుపోలవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు విగ్రహాన్ని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి పరిశీలకుడు యలమల కృష్ణుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి లాలం కాశీ నాయుడు,మాజీ ఎంపీపీ వై. వినోద్ రాజు టిడిపి మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు, కందుల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి బుజ్జి, చోడిపల్లి బంగారి తదితరులు పాల్గొన్నారు.

14న ప్రారంభం కానున్న క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ ఐపిఓ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌కి సంబంధించిన బిడ్డింగ్/ఆఫర్ 2024 మార్చి 14 గురువారం నాడు ప్రారంభ మవుతుంది. ఆఫర్‌లో భాగంగా రూ. 1,750 మిలియన్ల (రూ. 175 కోట్లు) విలువ చేసే ఈక్విటీ షేర్లను కొత్తగా జారీ చేయనుండగా ("ఫ్రెష్ ఇష్యూ"), ఆఫర్ ఫర్ సేల్ కింద 1,750,000 ఈక్విటీ షేర్లను ("ఆఫర్ ఫర్ సేల్") విక్రయించనున్నారు. (మొత్తం కలిపి "ఆఫర్") ప్రతి ఈక్విటీ షేరుకు ధర శ్రేణి రూ. 680 నుంచి రూ. 715 వరకు నిర్ణయించబడింది. కనీసం 20 ఈక్విటీ షేర్లకు ఆ తర్వాత 20 ఈక్విటీ షేర్ల గుణకాల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు. ఆఫర్ ఫర్ సేల్ కింద క్రిస్టల్ ఫ్యామిలీ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ 1,750,000 వరకు ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. తద్వారా వచ్చే నిధులు ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరుకు లభిస్తాయి. రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ కింద ఆఫర్ చేసే షేర్లు స్టాక్ ఎక్స్చేంజీల్లో లిస్ట్ చేయాలని కంపెనీ ప్రతిపాదిస్తోంది. ఆఫర్‌కి సంబంధించి బీఎస్ఈ అధికారిక స్టాక్ ఎక్స్చేంజీగా వ్యవహరిస్తుంది.

మహిళా స్వయం సహాయక బృందాలకు 200 డ్రోన్‌లను అందించిన కోరమాండల్ ఇంటర్నేషనల్

విశాలాంధ్ర- విశాఖ సిటీ: భారతదేశంలో సుప్రసిద్ధ అగ్రి సొల్యూషన్స్ ప్రదాత అయిన కోరమాండల్ ఇంటర్నేషనల్, "నమో డ్రోన్ దీదీ" పథకం ద్వారా దేశ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే భారత ప్రభుత్వ మిషన్‌లో భాగమైనట్లు వెల్లడించింది. వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జి) కు చెందిన మహిళలకు 200 డ్రోన్‌లను పంపిణీ చేస్తున్నట్లు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అరుణ్ అళగప్పన్ చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని మాణిక్యమ్మగూడ, ఏపీ లోని గుంటూరుతో సహా దేశంలోని 11 ప్రాంతాలలో రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ అందించిన 200 డ్రోన్‌లతో సహా 1,000 డ్రోన్‌లను వివిధ ఎస్‌హెచ్‌జిల సభ్యులకు వర్చ్యువల్ గా అందజేశామన్నారు.